## నాలుగు నామినేషన్ల తిరస్కరణ



మద్నూర్‌లో నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

మద్నూర్, నవంబర్13: జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ సభ్యత్వానికి దరఖాస్తు చేసిన నామినేషన్లలో నాలుగింటిని తిరస్కరించినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ముజీబ్ సోమవారం తెలిపారు. మొత్తం 28 నామినేషన్లు దాఖలు అయ్యాయని తెలిపారు. కాగా.. వాటిలో నాలుగు నామినేషన్లు తిరస్కరించినట్లు చెప్పారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



పిట్లంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకటేశ్వర్

పిట్లం, నవంబర్ 13: మండలంలోని పిట్లం, బొల్లక్‌పల్లి గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో వెంకటేశ్వర్, ఎంపీవో బ్రహ్మం సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, ర్యాంపు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర వసతులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు శివాజీ, అంకం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మత్తమాల పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు



గర్భిణులను పరీక్షిస్తున్న డాక్టర్ శరత్‌కుమార్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 13: మండలంలోని మత్తమాల పీహెచ్‌సీలో డాక్టర్ శరత్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం 'అమ్మ ఒడి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 34మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు జరిపించుకోవాలని సూచించారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

పిట్లం, నవంబర్ 13: మండలంలోని చిల్లర్గి గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ నాయకులు, తిమ్మానగర్, పిట్లం గ్రామానికి చెందిన 10 మంది ఇతర పార్టీలకు చెందిన వారు జుక్కల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండే సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి షిండే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ చిల్లర్గి గ్రామశాఖ అధ్యక్షుడు జైపాల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ హన్మాగౌడ్, తిమ్మానగర్‌కు చెందిన లక్ష్మణ్, పిట్లం గ్రామానికి చెందిన బాలయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో చిల్లర్గి సర్పంచ్ రమేశ్, తిమ్మానగర్ బీఆర్‌ఎస్ నాయకులు విజయ్, సాయిరెడ్డి, పిట్లం మండల నాయకులు వాసరి రమేశ్, ప్రతాప్‌రెడ్డి, అన్నారం వెంకట్‌రాంరెడ్డి, కుమ్మరి రాములు, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రహీం, నర్సాగౌడ్, జగదీశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

***రెచగొట్టే పార్టీలను నమ్మొద్దు..***

బిచ్కుంద, నవంబర్ 13: ఎన్నికల్లో రెచ్చగొట్టే పార్టీలను నమ్మొద్దని ఎమ్మెల్యే షిండే అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ప్రజా సేవ చేయడానికే ఉద్యోగం వదిలేసి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు రెండు లక్షల మంది ఓటర్లు ఉన్నారని, ఇతర పార్టీల వారికి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకలేదని, దీంతో ఇతర జిల్లాల వారిని తీసుకువచ్చి ఎమ్మెల్యే బరిలో నిలిపారని అన్నారు. తాను మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, ఏఎంసీ మాజీ చైర్మన్ నల్చర్ రాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంటక్‌రావు దేశాయ్, ఆయా గ్రామాల సర్పంచులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన పిట్లం, తిమ్మానగర్ గ్రామస్తులు

**జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే**

# ఘనంగా దీపావళి



పటాకులు కాలుస్తున్న మహిళ, చిన్నారులు



మద్నూర్‌లో పూజ చేస్తున్న వ్యాపారులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 13: దీపావళి పండుగను జిల్లావ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం లక్ష్మీపూజలను నిర్వహించారు. వ్యాపార సముదాయాలు, ఇండ్లలో లక్ష్మీ పూజను వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా జరుపుకొన్నారు. అనంతరం పిల్లలు, పెద్దలు కలిసి పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తీపి వంటకాలు చేసుకొని కుటుంబ సభ్యులందరూ కలిసి ఆరగించారు.



వాలీబాల్ కోర్టును దీపాలతో అలంకరించిన క్రీడాకారులు

# గ్రామాల్లో జోరుగా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్‌లో..



తాడ్వాయి మండలం కరడ్‌పల్లిలో..

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ నాయకులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల పరిధిలో నాయకులు సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఓటర్లను కలుస్తూ ఎల్లారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేలుగా జాజాల సురేందర్, షిండేను గెలిపించాలని కోరారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ
CLASSIFIEDS క్లాసిఫైడ్స్

KONICA MINOLTA
SVS 12 YEARS
AUTHORIZED DEALER FOR KONICA MINOLTA
SPECIAL PRICE'S ON 45PP,55PPM,65PPM MONO MACHINES



WISH YOU A VERY HAPPY DIWALI.
PURCHASE ANY 45PPM TO 65PPM MACHINES & GET A SPECIAL GIFT BOX
7658941464, 6281676611
SVS TECHNOLOGIES
UMAKANTH COMMERCIAL COMPLEX,2ND FLOOR, OPP BHANDAN BANK, EAST MAREDPALLY
WWW.SVSTECHNOLOGIES.NET

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.